# ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 8 ఏప్రిల్ 2026 | ■ 12 పేజీలు





## బాంబుల మోత.. మృత్యువుతో పోరాడి..!

■ ఇరాన్-ఇరాక్ సరిహద్దులో భీకర దాడులు.. ■ రోడ్డు మార్గంలో రెండు రోజుల ప్రయాణం
■ టర్కీ, సౌదీ మీదుగా క్షేమంగా స్వగ్రామానికి ■ ఇరాక్ నుంచి నిర్మల్ జిల్లా కుంటాల వాసి రాక




# గిరిజన విద్యకు 'ప్రత్యేక' కళ

గిరిజన ప్రాంతాల్లోని మారుమూల పల్లెల నుంచి ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి శిఖరాలను అధిరోహించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు, వారి కలలకు ఆశల రెక్కలు తొడిగి నింగికి ఎగిరేలా చేసేందుకు ఐటీడీఏ నడుం బిగించింది. కేవలం సంప్రదాయ ఆశ్రమ పాఠశాలలకే పరిమితం కాకుండా, అత్యున్నత ప్రమాణాలతో కూడిన, ఆధునిక సదుపాయాలతో కూడిన 'ప్రత్యేక పాఠశాలల' ద్వారా గిరిజన మేధావులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ప్రాజెక్టు ఆఫీసర్ (పీవో) యువరాజ్ మార్మాట్ సరికొత్త విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 16 కేంద్రాల్లో పక్కా ప్రణాళికతో, ఆంగ్ల మాధ్యమ బోధనతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది పడబోతోంది. ఈ మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పథకాన్ని అమలు చేయాలని పీవో ఆదేశాలు జారీ చేశారు.

■ ఉమ్మడి జిల్లాలో 16 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ఐటీడీఏ నిర్ణయం
■ ప్రతిభా పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక.. ■ ఆంగ్ల మాధ్యమంలో బోధన
■ విషయ నిపుణులైన ఉపాధ్యాయులతో ఐఐటీ, నీట్‌కు ప్రత్యేక శిక్షణ
■ సాధారణ ఆశ్రమ పాఠశాలల కంటే భిన్నంగా, డిజిటల్ తరగతులు
■ వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలుకు పీవో యువరాజ్ మార్మాట్ ఆదేశం




## పోలీసుల సంక్షేమమే ధ్యేయం

■ సిబ్బందికి మెరుగైన వసతులు ■ మానసిక ఉల్లాసానికి క్రీడలే మార్గం
■ బెటాలియన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన అదనపు డీజీపీ సంజయ్ జైన్

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ బెటాలియన్ల సమగ్ర అభివృద్ధి, సిబ్బంది సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్య తని రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా లోని 2వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను చేపట్టినట్లు వివరించారు.

### గిరిజనులకు సంక్షేమ
## పథకాలు అందాలి
### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్..

ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులు అందేలా చూడాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా గిరిజన విద్య, వైద్యంతో పాటు, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు.







## పిప్రి గడ్డపై.. కాంగ్రెస్ జెండా రెపరెప

■ సీఎం రేవంత్ రెడ్డి సభ గ్రాండ్ సక్సెస్..
■ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ హర్షం
■ జూన్ 2లోపు ఎయిర్‌పోర్ట్ పనులు..
■ జిల్లా అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది
■ జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరిలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేసిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, నేతలకు ధన్యవాదాలు తెలిపారు.




### స్టాక్ మార్కెట్ ఆశ చూపి..
## కోటిన్నర టోకరా..!

■ అధిక లాభాలంటూ 25 మందికి వల
■ ఉట్నూరులో ఇద్దరు మోసగాళ్ల అరెస్ట్.
■ వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

■ తూకంలో పారదర్శకత ఉండాలి
■ అధికారులతో కలెక్టర్ సమావేశం
■ రైతులకు కొనుగోలు పత్రాలు ఇవ్వాలి



# స్టాక్ మార్కెట్ ఆశ చూపి.. కోటిన్నర టోకరా

- అధిక లాభాలంటూ 25 మందికి వల
- ఉట్నూరులో ఇద్దరు ఘరానా మోసగాళ్ల అరెస్ట్
- నిందితుల నుంచి ఐఫోన్లు, ప్లాట్ల పత్రాలు స్వాధీనం
- ఆన్‌లైన్ ట్రేడింగ్ 'మాయ': రూ.1.19 కోట్లు స్వాహా
- యాప్‌లో లాభాలు చూపిస్తూ అసలుకే ఎసరు..
- అమాయకుల సొమ్ముతో ప్లాట్లు, ఇళ్ల కొనుగోలు
- మోసగాళ్ల మాటలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ఆన్లైన్ స్టాక్ మార్కెట్లో అధిక లాభాలు వస్తాయంటూ అమాయకులను మోసం చేసి దాదాపు ఒక కోటి 19 లక్షల వరకు వసూలు చేసిన ఇద్దరు ఘరానా మోసగాళ్లను ఉట్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వివరాలను వెల్లడించారు. ఉట్నూర్ ప్రాంతానికి చెందిన షేక్ జావీద్, కొత్తపెల్లి గంగాధర్ అనే ఇద్దరు నిందితులు ఆన్లైన్ స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ఉట్నూర్, పరిసర గ్రామాల 25 మంది అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రలోభపెట్టి, మొత్తం రూ.1,19,04,000 వరకు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. అధిక లాభాలు వస్తాయంటూ అప్లికేషన్ ద్వారా లాభాలను చూపిస్తూ వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేసి మోసం చేశారని తెలిపారు. మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతూ, ఇల్లు, ఓపెన్ ప్లాట్స్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఇటీవల ఆదివారం ఫిర్యాదు దారుడు ఆనంద్వార్ మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 16 ప్రో, వివో ఎ29జు, ఎఅజశ్2 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, ఓపెన్ ప్లాట్ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, సోమవారం ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని నిందితుల పై పలు సెక్షన్ల కింద కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందనీ, అధిక లాభాల పేరుతో మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్, సిబ్బంది నరేష్, తానాజీ, బాబ్జి, ఉష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలమడుగులో ఎల్లమ్మకు బోనాలు

**జన్నారం, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మతల్లికి మంగళవారం రోజు పట్నాలు మరియు బోనాలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో సిరి సంపదలతో ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు ఆడపడుచులందరూ ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు బోనాలు సమర్పించడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందని ఆలయ నిర్వహకులు అన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని వినాయక్ చౌక్ బాలక్ మందిర్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించిన ఆయన, కేంద్రంలోని వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు ఉదయ్ రావు, ప్రేమ్ నివాస్, చీఫ్ సూపరింటెండెంట్ సారా ఖాతూన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాజ్వేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల దృష్ట్యా ఈ నెల 14వ తేదీన పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, 9.30 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయడం జరుగుతుందని, 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తుల నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరం నిర్వహణ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.



## పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**కన్నెపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం జన్కాపూర్, టేకులపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు శుభ్రపరచాలని, పైప్ లైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు క్షేత్రసాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికేట్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, రమణ, ఉప సర్పంచ్ లు కోట ఇంద్రమోహన్, పోలగాని దేవక్క, ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతా

## ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

రాజకీయాలకు అతీతంగా ముథోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. మంగళవారం కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామంలో భైంసా నుండి మిర్జాపూర్, లింగా, కుంబి, నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు రూ.20 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత పది సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారిని బాగు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గ్రామీణ రోడ్లను మెరుగుపరుస్తానని, అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. బాసర ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోతే మంత్రి కొండా సురేఖ సమక్షంలో భిక్షాటన చేసైనా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి కోసం ప్రోటోకాల్ ప్రకారం అందరినీ విన్నవిస్తూ దశలవారీగా నిధులు తెచ్చుకుంటున్నామని తెలిపారు. అయితే ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే వద్ద కొంతమంది సర్పంచ్‌లు ప్రొసీడింగ్స్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా సర్పంచ్‌లు వ్యవహరించాల్సిందిగా సూచించారు. తప్పు చేస్తే తాను చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అభివృద్ధి పనులు చేయడానికి ఎప్పుడూ స్వాగతిస్తానని, కానీ తన ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.



నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన వద్ద ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, రాజకీయాలకు అతీతంగా అందరి పనులు చేస్తానని తెలిపారు. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదం తనపై ఉందని, తన హయాంలో ఆలయ పునర్నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



# అందరికీ ఆరోగ్యం.. ప్రభుత్వ లక్ష్యం

- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాలలో భారీ ర్యాలీ
- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్
- 10 లక్షలకు పెరిగిన ఆరోగ్యశ్రీ పరిమితి
- శరవేగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు




**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒకరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకం చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లాలోని భీమారం, కన్నెపల్లి మండల కేంద్రాలలో ప్రజల సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్స్ రే, ఫోటోథెరపి సేవలు అందిస్తున్నామని, నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో సమగ్ర ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం తయారు చేసుకోవాలని, 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించడం జరుగుతోందని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను గుర్తించడము, మొబైల్ ఎక్స్రే ద్వారా మారుమూల గ్రామాలలో పరీక్షలు చేయడం, జాతీయ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భవతుల నమోదు, ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు లేకుండా సాధారణ ప్రసవాలపైన ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందని, హోమియోపతి, ఆయుర్వేదం లాంటి ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వైద్యాధికారులు డా. అమర్, డా. రమ్య, వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గకేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్**



**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన 24 గంటల నిరవధిక దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్లు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దీక్షను చేపట్టారన్నారు. గత 40 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉద్యమాలు కొనసాగుతున్న దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్, ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఏఒక్క డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు.

**కేంద్ర ప్రభుత్వం డిమాండ్స్..**

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారంగా బీసీ సామాజిక రక్షణ భద్రత కై బీసీ ఆక్ట్ ఏర్పాటు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు, 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేత, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలును ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ను అమలుపరిచి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు, బీసీ యాక్ట్, ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తాం అని చెప్పిన హామీలు నెరవేర్చాలన్నారు. ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే పరిష్కరించేందుకు ముందుకు రావాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీక్షలో పాల్గొన్న వారికి న్యూ ఇండియా పార్టీ డాక్టర్.జేవీ రాజు, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దంపేట.శంకర్, తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేన్నెల.నరసయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్. నీలకంఠేశ్వర రావు దీక్ష చేపట్టిన వారికి మద్దతు పలికి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు న్యాయవాది కర్రే.లచ్చన్న, గజెల్లి.వెంకటయ్య, రామగిరి.రాజన్న చారి, రమేష్, సదానందం, చంద్రమౌళి, కీర్తి.బిక్షపతి, ఎర్రోళ్ల.రాజు, సురేంద్ర.చారి, శెట్టిపల్లి పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి

**రెబ్బెన మండల కమిటీ నియామకం**
**ఐదుగురికి కొత్త బాధ్యతలు**
**కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం**

**రెబ్బెన, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా మండల కేంద్రంలోని కేకే గార్డెన్‌లో మల్రాజ్ రాంబాబు అధ్యక్షతన మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బూత్ స్థాయిలో బలోపేతానికి నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, కృష్ణకుమారి మాలిక్, సొల్లు లక్ష్మి, కేసరి ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి నవీన్ గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు గోలెం తిరుపతి, కుందారపు బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సునార్కర్ తిరుపతి, మండల ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్, దుర్గం శ్రీధర్, ఎర్ర రాజేష్, కార్యదర్శి రాజశేఖర్ తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అలాగే మంగళవారం రెబ్బెన మండల కమిటీలో ఖాళీగా ఉన్న ఐదు పోస్టులను జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు అధ్యక్షతన ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శి-2గా సునార్కర్ తిరుపతి, ఉపాధ్యక్షులుగా కొయ్యడ మహేందర్ గౌడ్, దుర్గం శ్రీధర్, ఎర్ర రాజేష్, కార్యదర్శిగా రాజశేఖర్‌లను ప్రకటించారు.



# కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

**వాంకిడి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

కల్యాణలక్ష్మి పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం వాంకిడి తహశీల్దార్ కార్యాలయంలో సర్పంచ్ చుర్కకార్ సతీష్, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీ సర్పంచ్‌తుకారాంలతో కలిసి 64 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక చేయూత అందించేందుకు కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లక్ష్మణచందాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా ప్రెస్ తరఫున డాక్టర్లు, సిబ్బందిని సన్మానించారు. డాక్టర్ ప్రత్యూష, మౌనిక మాట్లాడుతూ ఆరోగ్యమంటే కేవలం వ్యాధి లేకపోవడమే కాదు, అది సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును సూచిస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, అందుకే ప్రపంచ దేశాలు ఆరోగ్యానికి అంత ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచాలని లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ స్థాయి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం గురించి ప్రజలు, సంస్థలు, ప్రభుత్వాలకు తెలియజేయడం, ప్రజలను మంచి ఆహార అలవాట్లు, పరిశుభ్రత పాటించేలా చైతన్యపరచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజా ప్రెస్ అధ్యక్షుడు ముక్కెర మహేందర్, ఉపాధ్యక్షుడు బిర్కుల రమేష్, అలుగుల శ్రీనివాస్, చెవ్వ రాజేందర్, తేలు రాజేశ్వర్, బ్రహ్మదండి సంతోష్ సభ్యులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**జైనూర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మారుమూల గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో రవీందర్‌తో మాట్లాడి గ్రామాల్లో నీటి ఎద్దడి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే నివేదిక ఇవ్వాలని చెప్పారు. అలాంటి గ్రామాల్లో బోరు బావులు మంజురు చేస్తామన్నారు. అత్యవసరమైన గ్రామాల్లో బోరు బావులు వేసేందుకు తప్పక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్కడక్కడా మిషన్ భగీరథ పైపులు లీకేజీ అవుతున్నాయని చెప్పారు. వాటి ద్వారా నీరు వృథా అవుతుందన్నారు. మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అనంతరం మార్కెట్ గోదాంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర ఉండేల చూడాలని, ప్రైవేట్ మార్కెట్లో శనగ విక్రయించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ గోదాంలో శనగ క్వింటాలుకు రు. 5,875 ధర ఉందని చెప్పారు. బయట మార్కెట్లో అతి తక్కువ ధరలకు శనగలు అమ్ముకంటూ రైతులు మోస పోకూడదని సూచించారు. ఈ సందర్భంగా వారం రోజుల క్రితం కందులు ఎన్ని క్వింటాలు ఖరీదు చేశారని సీఈవో సోనకాంబ్లే జనార్ధన్‌ను అడిగారు. వెయ్యి క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామని ఆయన చెప్పారు. అయితే రైతులకు నష్టం కల్గకుండా చూడాలని ఎమ్మెలే కోరారు. ఈ సందర్భంగా పవర్‌గూడలో జంగుబాయి, భీందేవుళ్ల వద్ద షెడ్లు మంజూరు చేయాలని కాలేజీగూడాలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని పవర్‌గూడ సర్పంచ్ రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్‌లు ఎమ్మెలేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఆడ బీర్షావ్, ఎంపీవో శశికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్‌రావ్, మాజీ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, మాజీ ఎంపీటీసీ కుంర భగ్వంత్‌రావ్, జామ్ని సర్పంచ్, ఉప సర్పంచ్ డొంగ్రే ప్రకాష్, సయ్యద్ మూసా, సుముక్‌వార్ నర్సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతీయాజ్ లాల, ఉపాధ్యక్షుడు ఆత్రం శంకర్, ముండె సతీష్, తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే




మాట్లాడుతూ అధికారులు గ్రామల్లో ఎప్పటికప్పుడు పర్యటించి తాగునీటి సమస్యను గుర్తించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యదవ్‌రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం ఓంప్రకాష్, సర్పంచులు మెస్రం స్పందనభూపతి, మాధవ్‌రావు, నాయకులు ఆత్రం జాలంషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మరావు పాల్గొన్నారు. లింగాపూర్ మండలకేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి 54 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రామచందర్, లింగాపూర్ సర్పంచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.



## మహిళా సాధికారతతోనే
# దేశాభివృద్ధి సాధ్యం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మహిళల సంక్షేమం, అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యపడుతుందని కలెక్టర్ కె హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ జన్మోత్సవ్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమం ద్వారా ఆడ పిల్లలను కాపాడుకుందాం, చదివించుకుందాం, ఎదగనిద్దాం నినాదంతో ఆడ పిల్లల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. లింగ వివక్ష లేకుండా పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అనేక పథకాల ద్వారా ఆర్థిక చేయూతనందిస్తుందన్నారు. అనంతరం బేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు కావాల్సిన 12 రకాల వస్తువులతో కూడిన పది బేబీ కిట్లను అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు విధుల నిమిత్తం 871 4జీ మొబైల్ పోన్లు అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ, ఏసీడీపీఓలు, సూపర్‌వైజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**జన్నారం, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలకేంద్రంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పూర్ణచంద్రరావు ఫౌండేషన్ (పీసీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ములుగు ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది పట్టణంలో ప్రతి మంగళవారం వారసంత నిర్వహించడం జరుగుతుంది దీంతో జన్నారం పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుండి చిరు వ్యాపారులు, ప్రజలు భారీగా తరలివస్తారని వేసవి కాలం కావడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక ప్రజలు అల్లాడుతున్న సమయంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఎంతో మేలుచేసేలా ఉంటుందని అన్నారు కార్యక్రమంలో పొనకల్ ఉపసర్పంచ్



అప్పల జలపతి, లింగన్న గౌడ్ నోముల రాజ్ కుమార్, కాంతయ్య సంద కృష్ణ బీనవేని గంగన్న చింతల సతీష్ చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తాం

## 26వ డివిజన్‌లో పర్యటించిన మేయర్



**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

కార్పొరేషన్‌లోని అన్ని కాలనీల్లో అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తామని మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. కార్పొరేషన్‌లోని 26వ డివిజన్‌లో మంగళవారం శుభ్రత- పరిశుభ్రత, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌లో డ్రైనేజీలు, మంచినీటి సమస్య, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను తొందరగానే కల్పిస్తామన్నారు. డివిజన్‌లో చేయాల్సిన పనులు, సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వర్షకాలంలో వరద నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ మంచి నీటి పైపులైన్ మరమ్మతులపై దృష్టి సారించినట్లు తెలిపారు. డివిజన్‌లోని ప్రజలు ఇళ్లలోని చెత్తను సేకరణకు వచ్చిన సిబ్బందికి అందజేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని, కాలనీల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు అందరూ సహకరించాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పేరేటర్ ఇరగదిండ్ల రవి, వివిధ డివిజన్లకు చెందిన కార్పోరేటర్లు, డివిజన్ నాయకులు, ఆఫీసర్లు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రిమ్స్‌లో టీబీ ఎక్స్‌రే
# యంత్రం ప్రారంభం

### జిల్లా ఆరోగ్యశాఖకు అవార్డులు రావడం అభినందనీయం ఎంపీ నగేష్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేసి ఆరోగ్య ఆదిలాబాద్‌గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీబీ నియంత్రణ పై ప్రతిజ్ఞ చేసి, ఆయుష్ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందించిన పలువురు వైద్యులకు, సిబ్బందికి, నిక్షయ మిత్రలకు కలెక్టర్, ఎంపీ ప్రశంసా పత్రాలను అందజేశారు. నూతన టీబీ ఎక్స్ రే యంత్రాన్ని కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించి, టీబీ వ్యాధి గ్రస్థులకు నిక్షయా పోషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమైన ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా సేఫ్ మదర్ హుడ్, ఎయిడ్స్ నివారణ, ఆయుష్ వంటి అంశాలపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రి జిల్లాకే కాకుండా పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా సర్జికల్ ఆంకాలజీ విభాగంలో జరుగుతున్న శస్త్రచికిత్సలు, శిశు మరణాల రేటును తగ్గించేందుకు చేపట్టిన 'సంకల్ప' ప్రోగ్రామ్ ద్వారా రిమ్స్ కు జాతీయ స్థాయి గుర్తింపు, టీబీ నివారణలో జిల్లా యంత్రాంగం సాధించిన పురోగతికి గాను అవార్డులు రావడం అభినందనీయమన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని కలెక్టర్ కె హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబోద్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలో చేపట్టిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సెప్టెంబరు నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 14 నుంచి 15 సంవత్సరం వయస్సు గల పిల్లలకు హెచ్‌పీవీ టీకా అందిస్తున్నామని అన్నారు. నవజాత శిశు నుంచి పిల్లలకు సకాలంలో టీకా అందించి వారి ఆరోగ్యం మెరుగు పడేలా చూస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామ స్థాయిలో సేవలు అందించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు





- మిల్లులకు తరలింపులో నిబంధనలు పాటించాలి
- అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం
- తూకంలో పారదర్శకత ఉండాలి
- వెంటనే రైతులకు కొనుగోలు పత్రాలు ఇవ్వాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, జిల్లా రవాణా అధికారి సంతోష్, కార్మిక శాఖ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్-ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా "కౌలు రైతు ధ్రువీకరణ పత్రం" ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ఎా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితంగా రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం ను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాద్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా ఆలయాభివృద్ధికి నిధులు మంజూరు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోనే సమ్మక్క సారక్క జాతర తర్వాత రాష్ట్ర స్థాయిలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన నాగోబా ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.22 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జిల్లా పర్యటనలో నిధులు మంజూరు చేస్తూ ప్రకటించారు. దీంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మంగళవారం కేస్లాపూర్ గ్రామ గిరిజనులు, మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ పీఠాధిపతి వెంకట్రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2020 ఏప్రిల్ 20న నాగోబాను సందర్శించుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత నాగోబా ఆలయ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడిగా పాద యాత్ర చేసిన సందర్భంగా నాగోబా ఆల యాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంతో పాటు నిధులు మంజూరు చేయడం హర్షినియమన్నారు. ముత్నూర్ నుండి కేస్లాపూర్‌కు రూ. 15 కోట్ల తో రహదారి పనులతో పాటు నాగోబా ఆల యాభివృద్ధికి రూ.22 కోట్లు మంజూ రు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో వచ్చే జాతరలోగా పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నాగనాథ్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# మారుమూల ప్రాంతాల్లోనూ వైద్య సేవలు

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సుబోధ్ కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామా జిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాగజ్నగర్లో నిర్మాణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని సెప్టెంబ ర్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్య, అంగన్వాడీ సిబ్బంది సేవలు మరింతగా అందించాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# చంద్ర మహాంకాళి ఆలయంలో పూజలు

**నిర్మల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్‌లో చందమ హంకాళి ఆలయ నాల్గవ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అప్పాల. గణేష్ చక్రవర్తి నాయకులు రామకృష్ణ కాలనీవాసులు ఉన్నారు.

# మహిళల అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మహిళల సంక్షేమం, అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా-శిశు సంక్షేమ శాఖ, మహి ళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భేటీ బచావోభేటీ పడావో కార్యక్ర మం ద్వారా ఆడపిల్లలను కాపాడు తూ చదివిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు పురుషులతో సమా నంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ పలు పథకాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అవసరమైన 12 రకాల వస్తువులతో కూడిన 10 బేబీ కిట్లు పంపిణీ చేయగా, అంగన్వాడీ టీచర్లకు విధు ల నిర్వహణ కోసం 871 4జీ మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏసీడీపీవోలు, సూప ర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా పడి వృద్ధుడి మృతి

### నలుగురికి గాయాలు

**సారంగాపూర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలం కౌట్ల (బి) గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా, సోమవారం రామ్ సింగ్ తండా శివారులో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో సాయన్న అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందగా, తిరుపతి, లక్ష్మి, బైక్ నడుపుతున్న సంజీవ్ కు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

### గుడిలో పూజ చేస్తున్న వ్యక్తిపై

## మద్యం మత్తులో దాడి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని వేమనపల్లి గ్రామంలోని హనుమంతుని గుడిలో పూజలు చేస్తున్న డోకె వెంకటిపై, అదే గ్రామానికి చెందిన ఎల్లెలా శ్రీనివాస్ మద్యం సేవించి దాడి చేశాడు. గుడిలోకి మద్యం సేవించి రావద్దని వెంకటి హెచ్చరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన శ్రీనివాస్ చెక్క బల్లతో వెంకటి తలపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని మంచిర్యాల మెడిలైఫ్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధితుడి ఫిర్యాదు స్వీకరించి, కేసు నమోదు చేశారు.

### కాగజ్‌నగర్‌లో

## కొనసాగుతున్న కూల్చివేతలు

### ఎస్పీఎం క్వార్టర్స్ ప్రహరీలు తొలగిస్తుండగా ఉద్రిక్తత



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌లో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి ఎస్పీఎం పరిధిలోని క్వార్టర్స్ ప్రహరీలను ప్రొక్లైన్‌తో తొలగిస్తుండగా, ఎస్పీఎల్ సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.

## రైస్ మిల్ యజమానుల అరెస్ట్

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లాలో రబీ 2023--24 సీజన్‌కు సంబంధించిన సుమారు 1825 మెట్రిక్ టన్నుల జవీ= బియ్యాన్ని అక్రమంగా విక్రయించిన కేసులో శ్రీ సాయి బాలాజీ అగ్రోటెక్ రైస్ మిల్ యజమానులను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వానికి అందించాల్సిన రూ. 6.91 కోట్ల విలువైన ధాన్యాన్ని కోళ్ల దాణా వంటి అవసరాలకు అమ్మి రూ. 3.8 కోట్ల లాభం పొందినట్లు విచారణలో తేలింది. రూ.7.51 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారంటీ కేసులోనూ నిందితులుగా ఉన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

# డోర్ ఎఫ్ఐఆర్‌తో బాధితులకు మరింత సులువుగా పోలీస్ సేవలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజలకు వేగవంతంగా, పారదర్శకంగా పోలీస్ సేవలను అందించేందుకు Onsite డోర్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. హత్యాయత్నం, అత్యాచార యత్నం, దోపిడీ, చోరీ, మహిళలు-చిన్నారుల పై నేరాలు, తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ కేసులు, బాల్యవివాహాలతో పాటు ర్యాగింగ్ వంటి ఘటనల్లో పోలీస్ స్టేషన్ వెళ్లకుండా..! బాధితులు ఉన్న ప్రదేశానికే వెళ్లి పోలీసు, అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని చెప్పారు. సంఘటనా స్థలంలోనే కేసు నమోదు చేయడం వల్ల ఆధారాలు వేగంగా



సేకరించడంతో పాటు నిందితులను త్వరగా పట్టుకునే

అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సేవ గ్రామీణ ప్రాంత ప్రజలు, బాధిత మహిళలు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరమని, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యమన్నారు. బాధితులు ఉన్న ప్రదేశానికే వెళ్లి పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని చెప్పారు. సంఘటన స్థలంలోనేత కేసు నమోదు చేయడం వల్ల ఆధారాలు వేగంగా సేకరించడంతో పాటు నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. అలాగే ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వేసవి జాగ్రత్తలపై అవగాహన సదస్సు

**మందమర్రి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలోని కేకే 5 గని ఆవరణలో మంగళవారం కార్మికులకు వేసవి జాగ్రత్తలపై అవగాహన సదస్సు జరిగింది. ఆరోగ్య వైద్యాధికారి లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల ఆరోగ్య సంరక్షణకు సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. ఎండల వల్ల కలిగే వడదెబ్బ లక్షణాలను ఆయన వివరించారు. జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.



## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్నకేసులు, వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు పై సమీక్ష సమావేశంలో చర్చించారు. కేసుల వివరాల పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. కేసుల చేదనలో సాంకేతికతను వినియోగించాలన్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాల పై సూచనలు చేశారు. వాటి పరిష్కారానికి సూచనలు సలహాలను అందించారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయాలన్నారు. చోరీలకు పాల్పడే వ్యక్తుల పై హిస్టరీ సీట్లు తెరవాలన్నారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపారసముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) ను గుర్తించి సంబంధిత శాఖ అధికారులతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీసుల విధి నిర్వహణ సక్రమంగా, క్రమశిక్షణతో ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీ ఏ.భాస్కర్, బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే. శ్రీనివాస్, గోదావరిఖని, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీ ఎం. రమేష్, ఆర్.ప్రకాష్, వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## జన్నారం 108 సిబ్బంది అవార్డు



**జన్నారం, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రవీంద్ర భారతిలలో తెలంగాణ ప్రభుత్వం మంచిర్యాల జిల్లా జన్నారం ట్రైబల్ ఏరియా గాను రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఉత్తమ ఇఎంటి కిషన్, ఉత్తమ పైలట్ రఫీకులకు అవార్డులు అందజేశారు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజ నరసింహ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టియానో హెల్త్ కమిషనర్ సంగీత హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ జువ్ ఉత్తమ పైలట్ కు అవార్డులు అందజేయడం జరిగింది అవార్డులు అందుకున్న సిబ్బంది మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ప్రజల ప్రాణాలు కాపాడే విషయంలో తామెప్పుడూ ముందుంటామని అన్నారు తెలంగాణ ప్రభుత్వం జన్నారం మండల 108 సిబ్బందికి అవార్డులు ప్రకటించడంపట్ల జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ హర్షం వ్యక్తంచేశారు అనంతరం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ జిల్లా ఈఎంఈ కొండలరావు తమ సిబ్బందిని అభినందించారుజ



### సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు

## కంకణ బద్ధులు కావాలి


**కుభీర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

సనాతన హిందూ ధర్మం, భగవద్భక్తి, సమసమాజ స్థాపన కోసం ప్రజలను చైతన్యం చేసేందుకు యువత నడుం బిగించాలని శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి జరిగిన హిందూ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ముందుగా గోపూజ, సామూహిక కుంకుమార్చన, హనుమాన్ చాలీసా పారాయణం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపచేశాయి. శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ ప్రసంగిస్తూ హిందూ ధర్మ పరిరక్షణతో పాటు ఆలయాల గౌరవాన్ని, పవిత్రతను కాపాడడం, హిందూ సమాజాన్ని బలోపేతం చేసేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత నేటి యువత ఉందని అన్నారు. సామాజిక సామరస్యత కోసం కులాలు, వర్గాలకు అతీతంగా ప్రజలు ఒక్కటైనప్పుడే సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. సనాతన ధర్మం, వేద సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేస్తూ యువత ఆధ్యాత్మిక మార్గం అనుసరించాలని స్వామీజీ పిలుపునిచ్చారు. ధర్మ సందేహాల నివృత్తి, యజ్ఞ, యాగాల ప్రాముఖ్యత అందరికీ తెలిసేలా కీర్తనలు, ప్రవచనాలను వేడుకాగా నిర్వహించడంతోనే ధర్మం నిలబడుతుందని, హిందూ సమాజం ఐక్యతగా ఉంటూ ఆ దిశగా కృషి చేయాలని ఆయన వివరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ అధ్యక్షులు చిమ్మన్ అరవింద్, స్థానిక సర్పంచ్ కందూరి సాయినాథ్, మున్నూరు కాపు, యాదవ ఆర్యవైశ్య, 18 కుల సంఘాల సభ్యులు ప్రముఖులు, ఆయా గ్రామాల నుండి విచ్చేసిన వందలాదిమంది ప్రజలు, హనుమాన్ మాల ధారణ భక్తులు, యువకులు, మహిళలు, ఆయా మండలాలు, పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.



# టీహబ్ నిర్మిస్తే దాన్ని ప్రారంభించడం లేదు

■ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పక్కన పెట్టారు
■ మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌ను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి నయవంచన చేశారు. ఎన్నికలప్పుడు ఆదిలాబాద్ ను దత్తత తీసుంటానని చెప్పి మాట తప్పారని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో జోగురామన్న మాట్లాడుతూ.. ఈ రెండేళ్లలో ఆదిలాబాద్‌కు చేసిన పని ఒక్కటీ లేదు.. కేవలం శంఖు స్థాపనలకే పరిమితమయ్యారు. హౌజ్ అరెస్టులు లేవని ప్రజాస్వామ్య విలువలను పాటిస్తున్నామని నిన్న సీఎం పచ్చి అబద్ధం చెప్పారు. నన్ను ఎన్నో సార్లు హౌజ్ అరెస్ట్ చేశారు. హరీష్ రావు ఈ రోజు పరిగి వెళ్తుంటే ఈ రోజు ఎందుకు అరెస్టు చేశారు. సీఎం హోదాలో ఉండి ఇంత పచ్చిగా అబద్దాలు మాట్లాడటానికి రేవంత్ రెడ్డి కి సిగ్గు అనిపించడం లేదా..? అన్నారు. నిన్న సభ పెట్టిన పిప్రి గ్రామంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు 17 మాత్రమే .అందులో పూర్తయినవి 3 మాత్రమే.. ఆదిలాబాద్ జిల్లాలో 11 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే పూర్తయినవి 550 మాత్రమే..సీఎం ,డిప్యూటీ సీఎం నాతో చర్చకు వస్తారా?.. ఇది అభివృద్ధి ఎలా అవుతుంది.. రోడ్లకు శంఖుస్థాపనలు తప్ప పూర్తయ్యింది లేదు... ఆదిలాబాద్‌లో రూ.50 కోట్లతో ఐటీ హబ్ నిర్మిస్తే దాన్ని ప్రారంభించడం లేదు. కేసీఆర్ హయాంలో 3 మెడికల్ కాలేజీలు ఆదిలాబాద్‌కు తెచ్చాము.. అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాలను నిర్లక్ష్యం చేశారు. ఇచ్చిన హామీలను పక్కన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు ఎందుకు మొదలు పెట్టలేదో చెప్పాలని జోగురామన్న డిమాండ్ చేశారు.

**సీఎం నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా.. ?**
దళిత, గిరిజనులకు మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? కేసీఆర్ హయాంలో వచ్చిన గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారని జోగురామన్న ఆరోపించారు. మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడటానికి సింగరేణి నుంచి 100 కోట్ల రూపాయలను సీఎం దారి మళ్లించారు . 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని సీఎం నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..? ఏ కాంగ్రెస్ నేత నాతో చర్చకు వస్తారో రండి..ఆరు గ్యారంటీల్లో 99 శాతం అమలు అవుతున్నాయని భట్టి పచ్చి అబద్దం చెప్పారు. అప్పుల గురించి అబద్దాలు మాట్లాడుతున్నారు. తెలంగాణ మహిళలను సీఎం ఘోరంగా అవమానించారు. మూడు నెలలకే పిల్లలు పుడతారా..? అని సీఎం అనొచ్చా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతుంది ..నువ్వు చెప్పిన సమయం కూడా అయిపోయింది కదా ..ఇంత నిస్సిగ్గుగా సీఎం నోటి నుంచి అబద్దాలా ..? చిలుక పచ్చ చీరలతో మహిళలు చిలుకల్లా కనిపిస్తారని సీఎం అనడం మహిళలను అవమానించడమేనన్నారు. సీఎం తన మనువడి అక్షరాభ్యాసం కోసం బాసర వచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు. బాసర ఇపుడే గుర్తొచ్చిందా ? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ టైమ్‌లోనే అన్నింటా అభివృద్ధి జరిగింది...చనాకా కొరాటా ప్రాజెక్టు, ఇతర పెండింగ్ ప్రాజెక్టుల గురించి సీఎం మాట్లాడలేదు..పాత ప్రాజెక్టు ల ప్రస్తావన లేదు కానీ ఏవో లిఫ్ట్ ల గురించి మాట్లాడ లేదు...ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేవు. కేరళ సీఎంకు రేవంత్ ఓ లేఖ రాశారు.. కేరళలో గతంలో యూడీఎఫ్ ప్రభుత్వం అభివృద్ధి గురించి రేవంత్ ఆ లేఖలో ప్రస్తావించారు.. మరి తెలంగాణకు ఆ సూత్రం వర్తించదా? కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధి గురించి రేవంత్ చెప్పరా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఏం చేయకున్నా ధైర్యంగా అబద్దాలను చెబుతూ తనకంటే మోసగాడు మరెవ్వరూ లేరని నిరూపించుకుంటున్నారు.. ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు గురించి అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కలిసి ఎయిర్ పోర్టుపై ప్రజలను మోసం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూ దోపిడీ చేస్తున్నారని.. ఆయనకు సీఎం సహకరిస్తున్నారని ఆరోపించారు.



## ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అమోఘం

**ముథోల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
మంగళవారం భైంసా పట్టణంలో ఆలయ పూజారులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌ను సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 225 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కృషి అమోఘమని వారు కొనియాడారు. శాసన సభలో పలుమార్లు బాసర సమస్యలపై ఆయన మాట్లాడటంతోనే ఈ నిధులు మంజూరయ్యాయని పూజారులు తెలిపారు. ఈ నిధుల మంజూరు తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు అన్నారు.

## ప్రతీ ఇంటికీ తాగునీరు

**ముథోల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
ముథోల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని అందించడం జరుగుతుందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో తాగునీటి పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గజ్జరం రమణారావు, సర్పంచ్ కే రవి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# గిరిజనులకు సంక్షేమ పథకాలు అందాలి




## గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్

**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులు అందేలా చూడాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా గిరిజన విద్య, వైద్యంతో పాటు, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజన ఉత్పత్తుల కొనుగోలు, వృత్తి నైపుణ్య విభాగాల కార్యకలాపాలు, ప్రగతి, అమలు పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయడానికి సంబంధిత అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఇప్ప పువ్వు మౌహా లడ్డూ తయారీ యూనిట్ను సందర్శించారు. కార్యక్రమంలో డి.డిలు అంబాజీ, రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ కుడిమెత మనోహర్, సి.ఈ బాలు, ఎస్.ఈ ఫణి కుమారి, జిల్లా ఉప విద్యాధికారి చందన్, పి.వి.టి.జి ఏపీఓ భాస్కర్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు ఆరోగ్య స్పృహ కల్గి ఉండాలి

## ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుత సమాజంలో 30-40 ఏళ్లకే అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగితే ప్రభుత్వం వైద్యం కోసం చేసే భారీ ఖర్చు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్పవరం యోగా అని, శాస్త్రీయంగా దీనివల్ల మందుల వాడకం దాదాపు 44 శాతం తగ్గిందని అనేక పరిశోధనలు నిరూపిస్తున్నాయని వివరించారు. యోగాను అలవరచుకోవడం ద్వారా సుమారు 50 నుంచి 60 శాతం వరకు రోగాల బారిన పడకుండా ఉండవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, లీగల్ అడ్వైజర్ దాసరి గంగారం, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నర్సయ్య కుటుంబానికి నిర్మల్ 'అధికారుల' అండ

మరణించిన డీసీఓ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం.. కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ
అధికారుల సంఘం తరపున నగదు అందజేత..
ధైర్యంగా ఉండాలని కలెక్టర్ భరోసా

**నిర్మల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో డిసిఓగా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మంణించిన నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, అధికారుల ఉన్నారు.

# విద్యార్థులు మంచి నీటిని సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు మంచి నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని డీఎఫ్‌వో నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించడం ఎంతో అవసరమని చెప్పారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం మంచి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం డీఎఫ్‌వో మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా అటవీ శాఖ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ స్వాతి, ఎఫ్ఆర్వో గోవింద్ చంద్ సర్దార్ ఉన్నారు.



# ‘ధురంధర్ 2’కు కోహ్లీ ఫిదా..

తాజా బ్లాక్‌బస్టర్ ‘ధురంధర్ 2’కు కింగ్ కోహ్లీ దంపతులు ఫిదా అయ్యారు. విడుదలైన నాటినుంచి ఎంతోమంది ప్రశంసలు అందుకుంటున్న ఈ చిత్రంపై తాజాగా కోహ్లీ, అనుష్క శర్మ పోస్ట్ పెట్టారు. ‘ధురంధర్’ ఫ్యాన్స్ క్లబ్‌లో వారు కూడా చేరడంపై దర్శకుడి ఆనందం ఆకాశాన్నంటింది. ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోన్నవేళ టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ ఆయన భార్య అనుష్క ఈ సినిమా ఓ అద్భుతమంటూ రివ్యూ ఇచ్చారు. ఇప్పటివరకూ భారతీయ సినిమా చరిత్రలో ఇలాంటి సినిమా రాలేదని ప్రశంసలు కురిపించారు. “ఇప్పటివరకూ ఇలాంటి సినిమాటిక్ అనుభవాన్ని నేను పొందలేదు. దాదాపు 4 గంటలు ప్రతి సన్నివేశం భావోద్వేగంతో గుండెలకు హత్తుకునేలా తీర్చిదిద్దారు. నేను ఒక్క సెకను కూడా కనురెప్ప వేయలేదు” అని కోహ్లీ రివ్యూ ఇచ్చారు. దర్శకుడిని, రణ్‌వీర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. వారి ప్రతిభ సినిమాలో ప్రతి సీన్‌లోనూ కనిపిస్తుందన్నారు. జీనియస్ అని కొనియాడారు. నటీనటులందరూ వారి పాత్రల్లో ఒదిగిపోయారని.. రణ్‌వీర్ ఈ చిత్రంతో కొత్త శిఖరాన్ని చేరుకున్నారని అద్భుతం అనే పదం కూడా సరిపోదని ప్రశంసించారు. అనుష్క శర్మ కూడా దీనిపై పోస్ట్ పెట్టారు. సినిమా కట్టిపడేసేలా ఉందని కొనియాడారు. వీరి పోస్ట్‌లపై ఆదిత్య ధర్ స్పందించారు. ఇది నమ్మలేకపోతున్నానంటూ ఆనందం వ్యక్తంచేశారు. “ఈ క్షణాలను నమ్మలేకపోతున్నాను. విరాట్.. నీ ప్రశంసలు ఎంతో విలువైనవి. నేను నీకు వీరాభిమానిని. దేశం గర్వించేలా గ్రౌండ్‌లో నువ్వు చేసే పోరాటమే మాకు స్ఫూర్తి. నా సినిమాలతో కూడా దేశం గర్వపడేలా చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. అనుష్క.. నీ నుంచి ప్రశంసలు రావడంతో నా బాధ్యత మరింత పెరిగింది. ధన్యవాదాలు” అని పేర్కొన్నారు. రణ్‌వీర్ హీరోగా ఆదిత్య తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రూ. 1600 కోట్లు వసూళ్లు చేసింది

# గోపీచంద్ 33 టైటిల్ ఫిక్స్



మ్యాచో స్టార్ గోపీచంద్ ప్రస్తుతం సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోగా నటిస్తున్నారు. గతంలో ‘ఘాజీ’ వంటి విజయవంతమైన చిత్రానికి దర్శకత్వం వహించిన సంకల్ప్ రెడ్డి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ మూవీకి ఇప్పటివరకు టైటిల్ అధికారికంగా ఖరారు చేయలేదు. దాంతో ‘గోపీచంద్ 33’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా ఈ మూవీ బృందం ఈ సినిమాకు టైటిల్‌ను లాక్ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ చిత్రానికి ‘భారత వర్ష’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు. దానిని మరికొన్ని రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 7వ శతాబ్దపు యథార్థ సంఘటనల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాను అక్టోబర్ 18, 2026న విడుదల చేయడానికి మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా కనిపించనుండగా, శ్రీనివాస చిట్టూరి శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# వార్తల్లో త్రిష-విజయ్ జోడీ

దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ గురించి సంచలన వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమె తన సుదీర్ఘ సినీ ప్రయాణానికి త్వరలోనే ముగింపు పలకబోతున్నారనే ప్రచారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులను మాత్రమే పూర్తి చేస్తూ, కొత్త సినిమాలకు సంతకం చేయక పోవడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న విశ్వంభర చిత్రం ఆమె కెరీర్‌లో చివరి సినిమా కావొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రముఖ సినీ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్ట్ చిత్ర లక్ష్మణన్ తన ‘టూరింగ్ టాకీస్’ ఛానెల్‌లో చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత ఊతమిచ్చాయి. త్రిష ఇకపై సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నారని, కొంతమంది నిర్మాతలు తనకు ఈ విషయాన్ని వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ వార్తలపై స్పందించిన త్రిష..అవును నేను సినిమాలు మానేసి ఒక పెద్ద వ్యాపార వేత్తని వివాహం చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను.మీ ఆలోచనలకి ఈ సమాధానం సరిపోతుందా, మీరు వార్తలు రావడానికి ఇది సరిపోతుందా..లేక ఇంకేదైన స్టఫ్ కావాలా అంటూ త్రిష గట్టిగా కౌంటర్ ఇచ్చింది.ఇక ఇదిలా ఉంటే తమిళ స్టార్ విజయ్.. త్రిష సంబంధంపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వస్తున్నాయి. వీరిద్దరూ లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నారనే ప్రచారం, అలాగే విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు కూడా ఈ రిటైర్మెంట్ గాసిప్‌కు మరింత ఊతమిచ్చాయి. ఇటీవల ఒక వివాహ వేడుకలో ఇద్దరూ ఒకే తరహా దుస్తుల్లో కనిపించడం, అక్కడి నుంచి కలిసి వెళ్లడం వంటి సంఘటనలు మీడియా దృష్టిని ఆకర్షించాయి. అయితే ఈ విషయాలపై వచ్చిన ప్రశ్నలకు త్రిష ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం మరింత అనుమానాలకు దారితీసింది. కాగా, త్రిష నటించిన కరుప్ప(తెలుగులో ‘వీరభద్రుడు’) విడుదలకు సిద్ధంగా ఉంది. ఫాంటసీ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు.



# వసతి గృహాల బలోపేతమే లక్ష్యం

- ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను పరిష్కరించండి
- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై శ్రీధర్ సీరియస్
- కలెక్టరేట్‌లో సంక్షేమ అధికారులతో సమావేశం..
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష నిర్వహించాలి
- ఎస్సీ అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్ ఆదేశం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల ప్రభుత్వ వసతి గృహాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ వంద శాతం ప్రవేశాలు కల్పించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాలో పర్యటించి పలు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఇచ్చోడ, బజార్‌హత్నూర్ ప్రాంతాల్లోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలతో పాటు ఆదిలాబాద్‌లోని కళాశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. వసతి గృహాల్లో అందుతున్న భోజన సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలను తక్షణమే సవరించాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వసతి గృహ సంక్షేమ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. వసతి గృహాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి రెండు నెలలకోసారి సమావేశం నిర్వహించి నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలని, వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి వివరాలను ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సమీక్ష, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, మ్యాన్యువల్ స్కావెంజర్స్ కమిటీ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఘాబౌలు నారాయణ రెడ్డి, నర్సింగ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో మంగళవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వాంకిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 64 మందికి, జైనూర్ మండలంలో 14 మందికి, సిర్పూర్ (యూ) మండల కేంద్రంలో 31 మందికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ష రూపాయల కళ్యాణలక్ష్మి పథకం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. జైనూర్ మండల కేంద్రంలోని జైనూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో వాం కిడి, జైనూర్, సిర్పూర్ (యూ) మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సాయిరాం మృతికి కారకులైన వారిని శిక్షించాలి

**రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి**
**న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**



**మామడ, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)** మామాడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామానికి చెందిన దుండగుల సాయిరాం రోడ్డుపై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో సాయిరాం ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. అయితే ఇది ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన కాదని సాయి రాంను ట్రాక్టర్‌తో గుద్ది హత్య చేశారని కుటుంబ సభ్యులు మంగళవారం ఆందోళన చేశారు. ఖానాపూర్ నిర్మల్ జాతీయ రహదారిపై దిమ్మదుర్తి వద్ద గంట సేపు బైఠాయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సీఐ కృష్ణ ఎస్సై హనుమాన్లు అక్కడికి చేరుకుని ఈ ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన

**నిర్మల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)** హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రియ నర్సింగ్ హోమ్ ఆవరణంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో హెచ్పీవి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్‌పీవీ వ్యాక్సిన్ అనేది వైరస్ నుంచి రక్షణ కల్పించే టీకా అని పేర్కొన్నారు. ఇది ముఖ్యంగా అమ్మాయిలకు గర్భాశయ కంఠం క్యాన్సర్ నుంచి కాపాడుతుందని చెప్పారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంతం గణేష్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ సాగర్, జైసాయి, అక్షయ్ కుమార్, అజయ్ పాల్గొన్నారు.





## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**వివరాలు వెల్లడించిన ఏఎస్పీ చిత్తరంజన్**

**తిర్యాణి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)** తిర్యాణి మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన హన్మంతరావ్‌ను హత్య చేసిన రాయిసిడం వినోద్‌కుమార్‌ను మంగళవారం గోలేటి ఎక్స్ రోడ్డు ఆటో స్టాండ్ వద్ద అరెస్టు చేశామని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. వినోద్, అతని కుటుంబ సభ్యుల అనారోగ్య సమస్యలకు హన్మంతరావ్ మంత్రాలు చేస్తున్నాడని అనుమానించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ విషయమై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారన్నారు. ఇరువర్గాలకు శాంతి పాటించాలని సూచించినప్పటికీ వివాదం కొనసాగిందని చెప్పారు. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబరు 1న పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న హన్మంతురావుపై వినోద్ తన ఇంటి ముందు గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న హన్మంతరావు భార్య బొజ్జుబాయిని కూడా హత్య చేస్తానని నిందితుడు బెదిరించగా ఆమె భయంతో అక్కడి నుంచి తప్పించుకున్నదన్నారు. హత్య అనంతరం హన్మంతరావు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసపులు నిందితుడు వినోద్‌ను అరెస్టు చేయగా పోలీసు కస్టడీలో పెట్టారని అన్నారు. ఆ సమయంలో మూత్ర విసర్జన నిమిత్తం బయటకు వెళ్తానని చెప్పి విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని తోసి వేసి నిందితుడు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు రెబ్బెన పోలీసు స్టేషన్‌లో మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉండడంతోఎస్పీ నితికా పంత్ నిందితుడిని పట్టుకునేందుకు రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బుధవారం నిందితుడిని మళ్లీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ జరిపి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏఎ స్పీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, తిర్యాణి ఎస్సై వెంకటేష్, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, విద్యాసాగర్, శ్రీనివాస్, దుర్గేంద్ర, సందీప్‌లను ఎస్పీ నితికా పంత్ అభినందించారు.

# హత్య కేసులో తండ్రీ, కొడుకులకు యావజ్జీవ శిక్ష

- నేరాన్ని ఖరారు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- భూ తగాదాలే కారణం..
- 20 మంది సాక్షుల విచారణ
- శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చిన న్యాయమూర్తి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ఆంధ్రప్రభ):** భూ వివాదం నేపథ్యంలో జరిగిన ఒక హత్య కేసులో నిందితులైన తండ్రీకొడుకులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం సంచలన తీర్పునిచ్చారు. శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున మొత్తం రూ. 2,000 జరిమానా విధించారు. ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామానికి చెందిన వనోలే ఈశ్వరరావుకు, అదే గ్రామానికి చెందిన వనోలే సూర్యకాంత్ (ఏ1), వనోలే పాండురంగ్ (ఏ2)లకు మధ్య ఒక ఎకరం వ్యవసాయ భూమి విషయంలో కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలోనే 2023, డిసెంబర్ 26న ఉదయం ఇచ్చోడ-సిరిచెల్మ చౌరస్తా వద్ద నిందితులు తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి ఈశ్వరరావుపై గొడ్డలి, కత్తి, సుత్తితో దాడి చేసి అత్యంత దారుణంగా హత్య చేశారు. మృతుడి భార్య వనోలే కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇచ్చోడ ఎస్సై జి. నరేష్ కేసు నమోదు చేయగా, సీఐ పి. చంద్రశేఖర్ దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన అనంతరం, సిడిఒ బి. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో మొత్తం 20 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పీపీ ఏఏ రహీమ్ సాక్షులను సమర్థవంతంగా విచారించి, నిందితులపై నేరాన్ని నిరూపించారు.

**పోలీసులను అభినందించిన ఎస్పీ:**
నేరస్థులకు శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు లైజన్ అధికారి ఎం. గంగా సింగ్, సీడీఓ బి. రవీందర్ రెడ్డి మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేయడంలో పోలీసులు చూపిన చొరవను ఆయన కొనియాడారు.

# కాగజ్‌నగర్ మాస్టర్‌ప్లాన్ అమలయ్యేదెప్పుడు..?

■ ఇరుకు రోడ్లు.. నరకప్రాయం ప్రయాణం
■ లారీ చౌరస్తా నుంచి రైల్వే గేటు వరకు నిత్యం ట్రాఫిక్ జామ్..
■ మాస్టర్‌ప్లాన్ అమలైతేనే సమస్యలకు మోక్షం ■ ఊసేలేని పట్టణ అభివృద్ధి పనులు
■ ప్రజల ఎదురుచూపులు... ■ కొత్త పాలకవర్గంపైనే పట్టణవాసుల ఆశలు
■ ఉన్నతాధికారుల నిర్ణయం కోసమే చూస్తున్నాం ■ మున్సిపల్ కమిషనర్ తిరుపతి

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మాస్టార్ ప్లాన్ ఇంకా పట్టాలెక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ స్కీం 2.0 కింద ఎంపిక కావడం, పట్టణ అభివృద్ధి చేసే దిశగా గత ఏడాది క్రితం ఢిల్లీకి చెందిన సంస్థతో డ్రోన్ ద్వారా సర్వేలు చేశారు. ఈ సర్వేల అంశాలను శాటిలైట్ ద్వారా మ్యాపింగ్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. కాని ఇంత వరకు అమలు కావడం లేదు. కాగజ్‌నగర్‌లో కొత్తపాలక వర్గం ఏర్పాటైంది. మాస్టర్ ప్లాన్ అమలు కోసం కొత్తపాలకవర్గంపైనే ఆశలు పెట్టుకున్నారు. గత బీఆర్ఎస్ హాయంలో కూడా అన్ని మున్సిపాలిటీలో నూతన మాస్టర్ ప్లాన్ కోసం సర్వేలు చేయాలని ఆదేశాలు జారీ చేసినా కూడా అమలు కాలేదు.

**పెరిగే జనాభాకు అనుగుణంగా..**
కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 2040 సంవత్సరంలో ఉండే జనాభాను దృష్టిలో పెట్టుకొని నూతన మాస్టర్ అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇక్కడి వరకు ఆశయం బా గానే ఉన్నప్పటికి ఆచరణలో అమలు కాని పరిస్థితి ఏర్పడింది. పెరుగుతున్న జనాభా కోసం నీటి వసతి, అంతర్గత రోడ్లు, కాగజ్న గర్ మున్సిపాలిటీకి అనుసంధానంగా ఉన్న గ్రామాలను వీలినం చేయాలన్న ప్రతిపాదనను తీసుకొచ్చారు. ప్రస్తుతం మ్యాపింగ్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. కాగజ్‌నగర్ మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే అన్నీ సమస్య తీరే అవకాశం ఉంది. ప్రధానంగా కాగజ్‌నగర్ లారీ చౌరస్తా నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా, రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు చౌరస్తా, మార్కెట్ ఏరియా నిత్యం వివిధ వాహనాలతో రద్దీగా ఉంటుంది. ప్రధాన రోడ్ల విస్తరణ కాక పోవడంతో ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. పండుగల పూట సమయంలో మాత్రం నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. కాగజ్‌నగర్‌లో ఎస్పీఎం మిల్లుకు ముడిసరుకులను నిత్యం వివిధ లారీల్లో ఇక్కడికి డంపింగ్ చేస్తారు. దీంతో రద్దీగా ఉంటుంది. అలాగే వార్డుల్లో కూడా అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉండడంతో చిన్న పాటి వాహనం వచ్చిదంటే కూడా పోలేని పరిస్థితి ఏర్పడింది. కొత్తపాలక వర్గం ఏర్పడిన తర్వాత కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాగజ్‌నగర్ లారీ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా, మార్కెట్ ఏరియా, రైల్వే గేటు వరకు రోడ్డు విస్తరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు మార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ఎస్పీఎంలో పని చేస్తున్న కార్మికుల కోసం క్వార్టర్స్ ఉండడం, ప్రభుత్వ కార్యాలయం ఉండడం ఇప్పుడు చిక్కు ఏర్పడింది. వీటి విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఒక వైపు మాస్టర్ ప్లాన్ కాక పోవడం, మరో వైపు అభివృద్ధి పనులు పెండింగ్ పడిపోతుండడంతో పట్టణ వాసుల సమస్యలు తీరడం లేదు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఆయా వార్డులకు చెందిన పలువురు నాయకులు మున్సిపల్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే ప్రధానంగా అంతర్గత రోడ్ల సమస్య, ప్రధాన రోడ్ల అనుసంధానం, ప్రధాన కూడళ్ల అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేయనుంది. మాస్టర్ ప్లాన్ అమలుకు నోచుకోకపోవడంతో ఈ సమస్యలు ఇంకా తీరని పరిస్థితి ఉంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ తిరుపతిని వివరణ కోరగా మాస్టర్ ప్లాన్ కోసం చేసిన సర్వేలను ఉన్నతాధికారులకు పంపించామని చెప్పారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బాంబుల మోత.. మృత్యువుతో పోరాడి..!



■ ఇరాన్-ఇరాక్ సరిహద్దులో భీకర దాడులు..
■ రోడ్డు మార్గంలో రెండు రోజుల ప్రయాణం.
■ టర్కీ, సౌదీ మీదుగా క్షేమంగా స్వగ్రామానికి
■ ఇరాక్ నుంచి కుంటాల వాసి రాక..
■ మరుసటి రోజే కంపెనీపై బాంబు దాడి.
■ 14 ఏళ్ల తర్వాత ప్రాణాలతో ఇల్లు చేరిన హన్మండ్లు..
■ ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు.
■ దేవుడే కాపాడాడన్న హన్మండ్లు



**కుంటాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
మృత్యువు వెన్నాడుతూనే ఉంది.. కానీ అదృష్టం అండగా నిలిచింది. యుద్ధ మేఘాలు కమ్ముకున్న ఇరాక్ గడ్డపై బాంబుల మోత వినిపిస్తున్న తరుణంలో, కుంటాల వాసి గుద్దేటి హన్మండ్లు చావు అంచుల్లో నుంచి క్షేమంగా బయటపడ్డారు. తను పనిచేస్తున్న కంపెనీపై బాంబు దాడి జరగడానికి సరిగ్గా ఒక్కరోజు ముందే ఆయన స్వగ్రామానికి చేరుకోవడం విశేషం. దేవుడి దయ వల్ల తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని ఆయన కళ్ళల్లో నీళ్లతో వివరిస్తుంటే, ఆ ప్రాంతమంతా భావోద్వేగంతో నిండిపోయింది.
కుంటాలకు చెందిన గుద్దేటి హన్మండ్లు బతుకుదెరువు కోసం 14 ఏళ్ల క్రితం ఇరాక్ వెళ్లాడు. ఇరాన్ -ఇరాక్ సరిహద్దు ప్రాంతంలో వెస్ట్ కుర్న్-2 ప్రైమ్ సపోర్ట్ జనరల్ సర్వీస్ క్యాంప్ కార్యాలయంలో మేనేజర్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆరునెలలకు ఒకసారి ఇండియాకు వచ్చి వెళ్లేందుకు కంపెనీ అతనికి వీలు కల్పించింది. ఈ కంపెనీలో 400 మంది భారతీయులు విధులు నిర్వహిస్తున్నారు. పశ్చిమా సియాలో అమెరికా మిత్ర దేశాలపై ఇరాన్ దాడి చేయడంతో ఆయా దేశాల్లో ఉన్న భారతీయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భారత రాయబారి కార్యాలయం పటిష్ట చర్యలు చేపట్టింది. 50 మందిని 8 విడతల్లో భారత్‌కు పంపించేందుకు కంపెనీ నిర్ణయించింది. ప్రయాణ ఖర్చులు కూడా కంపెనీ భరించింది. కుంటాలకు చెందిన గుద్దేటి హన్మండ్లు ఉండే ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఇరాన్ డ్రోన్ బాంబు ప్రయోగించింది. దీంతో ఇరాక్ విమానాశ్రయం మూసివేయడంతో అక్కడి రాయబార అధికారులు చర్యలు చేపట్టారు. అధికారుల సూచన మేరకు తుర్కియా వీసా తీసుకుని ఇరాక్ నుంచి తుర్కీబన్ వరకు రోడ్డు మార్గం ద్వారా రెండు రోజుల పాటు ప్రయాణించి సౌదీ చేరుకున్నాడు. అక్కడి నుంచి ముంబై, ఆ తర్వాత కుంటాలకు క్షేమంగా చేరుకున్నాడు. మార్చి 30న ఇరాక్ నుంచి బయలుదేరిన హన్మండ్లు ఈనెల 4న ఇంటికి చేరుకున్నాడు. ఈనెల 5న తను పని చేస్తున్న కంపెనీపై బాంబుదాడి జరిగింది. కంపెనీ 50 మంది చొ ప్పున ఇండియాకు పంపేందుకు చర్యలు చేపట్టింది. నావంతు రావ డంతో ఇంటికి వచ్చా. మరుసటి రోజే మా కంపెనీపై ఇరాన్ బాంబు ప్రయోగించింది. దీంతో ఊపిరి పీల్చుకున్నామని ఆయన అన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముథోల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండలం వెంకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ వ్యవస్థ ద్వారానే గ్రామంలో అభివృద్ధి పనులు సజావుగా జరుగుతాయని, గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం ఓలా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

## కేదార్నాథ్ జిన్నింగ్‌లో 'మాక్ డ్రిల్'

అప్రమత్తతే రక్షణకవచం
ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన ఆర్డీఓ రత్న కళ్యాణి

**నిర్మల్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**
పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, సిబ్బంది ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తక్షణ స్పందన ద్వారానే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని నిర్మల్ ఆర్డీఓ రత్న కళ్యాణి పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణ శివార్లలోని కేదార్నాథ్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ప్రమాదాల నివారణ మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరుపై భారీ 'మాక్ డ్రిల్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. జిన్నింగ్ పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అటువంటి సమయంలో గందరగోళానికి గురికాకుండా మంటలను ఎలా అదుపు చేయాలో వివరించారు. ఫ్యాక్టరీలో అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలను ఎలా వాడాలో సిబ్బందికి ప్రత్యక్షంగా చేసి చూపించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసుల సంక్షేమమే మా ధ్యేయం!







- సిబ్బందికి మెరుగైన వసతులు
- మానసిక ఉల్లాసానికి క్రీడలే మార్గం
- 2వ బెటాలియన్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ బెటాలియన్ల సమగ్ర అభివృద్ధి, సిబ్బంది సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని 2వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, వారికి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను చేపట్టినట్లు వివరించారు. బెటాలియన్ ఆవరణలో సిబ్బంది సౌకర్యార్థం నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను అదనపు డీజీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీటిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సోలార్ పద్ధతిలో పనిచేసే ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల పార్కింగ్ షెడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వాహనాల నిర్వహణ కోసం వీల్ అలైన్‌మెంట్ షెడ్, సిబ్బంది వ్యక్తిగత అవసరాల కోసం లాండ్రీ రూమ్, నిరంతర నీటి సరఫరా కోసం నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఆయన జాతికి అంకితం చేశారు. మానసిక ఉల్లాసం కోసం బెటాలియన్‌లో క్రీడా సదుపాయాలను మెరుగుపరిచినట్లు సంజయ్ కుమార్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్చరీ (విలువిద్య) గ్రౌండ్‌ను ప్రారంభించడంతో పాటు, సిబ్బందికి కొత్త క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఆధునిక సదుపాయాలు కల్పించడం వల్ల సిబ్బంది మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని, క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, 2వ బెటాలియన్ కమాండెంట్ బి. వెంకటేశ్వర రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిప్రి గడ్డపై.. కాంగ్రెస్ జెండా రెపరెప



- సీఎం రేవంత్ రెడ్డి సభ అపూర్వ విజయం
- డీసీసీ అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ హర్షం.
- జూన్ 2లోపు ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభం
- జిల్లా అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది

**ఆదిలాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరిలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ అపూర్వ విజయాన్ని సాధించిందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, నేతలకు ధన్యవాదాలు తెలిపారు. పిప్పిరి సభా వేదికగా ముఖ్యమంత్రి ఆదిలాబాద్ అభివృద్ధికి అనేక కీలక హామీలు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల స్థాపన, కుప్టి ప్రాజెక్ట్ పనుల పూర్తి, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని అన్నారు. జూన్ 2లోపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, కేంద్ర నిధుల కోసం స్థానిక బీజేపీ ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో ముందంజలో నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకత వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరు కాని 6 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేకేఓసీపీని సందర్శించిన కార్పొరేట్ సేఫ్టీ జీఎం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థ కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) సాయిబాబు మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ను ఏరియా జనరల్ మేనేజర్ చీ.రాధాకృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గని లోపలికి వెళ్లి క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ (మట్టి) తొలగింపు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో ప్రస్తుత పనితీరును సమీక్షించిన అనంతరం, అధికారులు, కార్మికులకు ఆయన పలు భద్రతా సూచనలు చేశారు. ఉత్పత్తి కంటే రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గనిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట జీ.ఎం బీ.పీ.ఏ రీజియన్ రఘు కుమార్, ఎస్.ఓ టూ జీ.ఎం లలితేంద్ర ప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్, కే.కే ఓ.సీ.పీ. మల్లయ్య, సేఫ్టీ ఆఫీసర్ పైడయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ వంశీధర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

- సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కుమార్ దీపక్
- వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి
- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశం






**మంచిర్యాల, ఏప్రిల్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలను, సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పారిశుధ్య నిర్వహణ, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అనంతరం మండలంలోని పోచంపహాడ్ గ్రామం పరిధిలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి జాతీయ రహదారి 63 విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి గడువులోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

